శారదా సత్యమూర్తులు మొగుడూ పెళ్ళాలు. వాళ్ళకి నలుగురు పిల్లలు. నలుగురూ కొడుకులే-ఏడాదేడాది ఎడంతో పుట్టారు. పుత్రోత్సాహం ఆ తల్లికి పుత్రులు జన్మించినప్పుడే పుట్టీ, మెలిచీ, మానై వృక్షమై వేళ్ళూనింది. ''కొడుకుల తల్లి''గా బంధువుల అబ్బురవు స్నేహి తుల సంబరవూ శారదకి కొత్త స్టేటస్ నిచ్చాయి.

# కొడుకులు

కె. అరుణావ్యాస్

పెద్ద కొడుకు అన్నవరం వర ప్రసాదం. అందుకే అతని పేరు సత్యనారాయణ. ఇంట్లో ''నాని'' రెండో వాడు, తిరుపతి కటాక్షం పేరు వెంకట్రావ్. ఇంటా, బయటా 'వెంకట్'. మూడోవాడు భద్రాచలక్షేత్ర మహత్యం-పేరు సీతారావ్. ఇంట్లో 'బాబి'. నాలుగవ వాడు కృష్ణాష్టమి రోజు పుట్టాడు. పేరు కృష్ణారావ్. ఇంట్లో 'చంటి'.

శారద ఆలోచనా, ఆశా కొడుకుల చుట్టూ అల్లు కొన్నాయ్. మరో తల్లి కన్నకొడుకుతో 'పెళ్ళి' అనే బంధంతో మొగుడిగా అనుబంధం ఏర్పడింది. తన కొడుకుతో పేగు తెంచుకొని, రక్తాన్ని పంచుకొని, గుణాలు పుణికి పుచ్చుకొని-ఇది రక్త సంబంధం. జీవితం పంచుకొన్న మొగుడి కంటే, జీవితం విప్పుకుంటున్న కొడుకులపైనే ఆదుర్దా -తపనా-తహతహా.

సత్యమూర్తి ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఆఫీసరుగా రిటైరయ్యాడు. కొడుకుల కోసం జీవితాన్ని మూడొంతులు ఖర్చు చేసిన తల్లి-కొడుకులను చూసుకొని మురిసి పోయే తల్లి-కొడుకుల దగ్గర కాలం వెళ్ళతీసుకోవాలని వుబలాటపడే తల్లి-ఆశలే ఊహలై, ఊహలు జ్ఞాపకాలని తోడితే-జరిగిన కాలం జరగబోయే కాలాన్ని అందమైన కలగా అందే పందులా-ఈడేరే కోరికలా-నెరవేరే ఆశలా-జరిగే జోతిష్యంలా-మురిపిస్తే- గతం-ఫ్లాష్‌బాక్‌లో రీళ్ళలాగా కళ్ళముందు కదిలితే- ఒక్కొక్క ఘట్టవూ- స్టిల్‌ఫోటోగ్రాఫ్‌లా-తెరచిన పుస్త కంలో పేజీలా -కనబడుతూంటే...

**   **   **

పొత్తిళ్ళలో పిల్లలు... కళ్ళల్లో ఒత్తులు వేసుక్చొని చూస్తూ, పాలు పట్టీ, చిచ్చి కొట్టీ నిద్రబుచ్చింది శారద. పిల్లలకి విరోచనం అవకుండా బద్ధకిస్తే పిల్లలు గుక్క పెట్టితే, నూనెలో తడిపిన గుడ్డముక్కో 'తివి' బెట్టితే విరోచనం సాఫీ అయి పిల్లలు కేరింతలు కొడుతూంటే, హాయిగా నిట్టూర్చింది.

పిల్లల్ని 'గుమ్మాడీ ఊపింది' తొడమీద కూర్చో బెట్టుకొని (గుమ్మడేడే గోపదేవీ) నిద్రపోకుండా మారాం చేస్తోంటే గుడ్డ ఉయ్యాలలో జోలపాడి ఊపింది. (నిదుర పోడమ్మా, శ్రీ రామయ్యా, మా రామయ్యా, బెదరీనాడమ్మా) పిల్లలు చేతులు తిప్పు తోంటే 'తారంగం' చెప్పింది. 'ఢీ, ఢీ'లు కొట్టింది. పిల్లల కళ్ళల్లో ఊది కళ్ళు ఆర్పించింది. (నూకలిస్తే మేకలు కాస్తావా, పెద్ద పులివస్తే భయపడకేం). బియ్యాన్ని వేయించి గుజ్జుగా ఉడికించి చందమామను చూపించి అన్నం పెట్టింది ('చందమామ రావే జాబిల్లి రావే'). పిల్లలు చంటి పిల్లలప్పుడు పట్టు చీరకట్టి పేరంటాని కెళ్ళినా, విస్త్రీ చీర కట్టి సినిమాకెళ్ళినా ఉచ్చలు పోసి తడిపితే అనురాగంతో విసుక్కొంది. పిల్లలకి జ్వరం వచ్చో, రొంపా, దగ్గూ చేసో నిద్ర పట్టక పొర్లాడుతోంటే, పక్కలెగరేస్తోంటే, ఒళ్ళో పడుక్కో బెట్టుకొని గుండెలురాస్తూ రాత్రి తెల్లార్లు జాగారం చేసింది.

ప్రతి ఆదివారం పిల్లలకి నున్నిపిండి నలుగుపెట్టి, తలకి నువ్వుల నూనె అంటి, శీకాయ పొడిలో మెంతి పొడి కలిపి తలంట్లు పోసింది. (అమ్మ కడుపు చల్లగా, అత్త కడుపు చల్లగా-అనుము, తునుమూ, మునిమను మలతో వర్ధిల్లాలి).

పిల్లలని స్కూలుకి మడత నలగని బట్టలువేసి పంపింది. పదేసి రోజులకే జుట్లు పెరిగిపోతోంటే ('జట్కావాళ్ళలా ఆ జుట్లేవిట్రా! క్రాప్ చేయించు కురా!') నాలుగేసి నెలలకే పాదాలు పెరుగుతోంటే ('ఒరేయ్‌చంటీ! బాబిగాడి బూట్లు నువ్వే ఉంచేసుకో-ఏం'- ''నాకేం అక్కర్లా -ఎప్పుడూ సెకెండ్‌హేండేనేవిటీ నాకు) లాగులు పొట్టివై పైకి వెళ్ళి పోతూంటే ఆ ఎదగటాన్నీ, పెరగటాన్నీ చూసి ఆనందపడిపోయింది.

పిల్లలు పరీక్షలకి రాత్రంత కూర్చొని చదువు తూంటే, మొగుడికి తెలియకుండా (సత్యమూర్తికి పిల్లలకి కాఫీ-టీ అలవాట్లు చెయ్యటం నచ్చదు) 'టీ' ఫ్లాస్కులో పోసి ఉంచింది.

ఇంగ్లీషు సినిమాలకీ మొగుడికి తెలీకుండా పిల్లలని డబ్బిచ్చి పంపింది.

పిల్లలని స్కూలువాళ్ళే పిక్నిక్కుకో, టూర్‌కో తీసి కెళ్తామంటే, మొగుడు పంపకపోతే, మొగుడితో దెబ్బ లాడి పిల్లల్ని మరీ పంపింది (''మగ పిల్లలయ్యాకా నాలుగు ఊళ్ళు తిరగాలి-నాలుగూ చూడాలి ఇంట్లోనే బావిలో కప్పల్లా వుంటే పైసాకి పనికిరారు'').

పిల్లలు పాసైనప్పుడల్లా వినాయకుడికి ''పప్పులో ఉండ్రాళ్ళు'' పోసింది

ఒకసారి, పిల్లలు స్కూల్లో వున్నప్పుడే, సత్యమూర్తి కొడుకులని దగ్గరకి పిలిచి అడిగాడు ''మీకు ఉద్యోగం వస్తే అమ్మకేమిస్తారా''?

''అమ్మకి పట్టు చీర కొంటా'' నాని.

''నా బాబే '' శారద ప్రేమ.

''అమ్మకి నగలు చేయిస్తా'' వెంకట్.

''నా పండే'' శారద అనురాగం.

''అమ్మని అమెరికా తీసుకెళతా'' బాబి.

''నా బంగారవే'' శారద వాత్సల్యం.

''అమ్మని కారులో తిప్పుతా'' చంటి.

''నా మొహరీలే'' శారద ఆనందం.

శారద సత్యమూర్తితో అంది ''చూశారా నా కొడుకులకి మావాళ్ళ మంచితనం, తెలివి తేటలూ వచ్చాయి''.

''రేప్పొద్దున్న నీ కోడళ్ళు ఇదేమాట వాళ్ళ పిల్లలతో అంటారేమో''-సత్యమూర్తి.

''ఆ పోదురూ పెద్ద! మీ కోడళ్ళకి నా చాక చక్యం వస్తే ఇకనేం... నా కొడుకులు మణిపూసలు. అందరి కొడుకుల్లా కాదు. నలుగురి దగ్గరా తలో మూణ్ణెల్లూ వున్నా సంవత్సరం ఇట్టే గడిచిపోతుంది.

కొడుకుల దగ్గర వుండే ఊహే-ఈస్ట్‌మన్ కలర్ దృశ్యంలా-హరి విల్లులా-రంగుల కలలా -అలరించింది.

నానికి వంకాయి కారం పెట్టిన కూరన్నా, చిన్న (రేకు) ఎర్ర ఉల్లిపాయల సాంబారన్నా ఇష్టం. ప్రతి

పుట్టిన రోజుకీ పాకం పూరీలు, పులిహోరా నాని స్పెషల్.

వెంకట్‌కి చేమ గడ్డలు వుడికించి బజ్జీల్లా వేయింవాలి. మజ్జిగ పులుసు ఇష్టం. ప్రతిపుట్టిన రోజుకీ బాదంహల్వా వెంకట్ స్పెషల్.

బాబికి అన్నం, కూరలూ నచ్చవు. పెసరట్టూ, ఉప్మాతో తినడం ఇష్టం. గంట గంటకీ చిక్కటి ఫిల్టర్ కాఫీ. పుట్టిన రోజుకి జిలేబీ, పెరుగ్గారెలూ.

చంటికి ఇంట్లో కాచిన నెయ్యి, వేయించిన ముద్ద పప్పు, ఆనపకాయ పులుసూ ఇష్టం. ప్రతి పుట్టిన రోజుకీ బొబ్బట్లూ, పాయసం.

కొడుకులు ఎదిగారు. చదువులయ్యాయి. ఉద్యోగ స్థులయ్యారు. పెళ్ళిళ్ళయ్యాయి. నాని ఎమ్.ఎ (ఎకనామిక్స్) చేసి రాజమండ్రిలో బ్యాంకాఫీసర్‌గా వుంటున్నాడు. పెళ్ళాం పేరు లలిత. ఇద్దరు పిల్లలు-కొడుకూ, కూతురూ. వెంకట్ ఎమ్.ఎస్ (సర్జరీ) చేసి అమెరికా వెళ్ళాడు. పెళ్ళాం పేరు పద్మజ. ఒక కూతురు. బాబి సి.ఎ. చేసి వరంగల్‌లో చార్టర్డ్ అకౌంటెంట్‌గా వుంటున్నాడు. పెళ్ళాం సరళ. పిల్లలు లేరు. చంటి ఎమ్.ఇ (మెకానికల్) ఇంజనీరింగ్ చేసి రూర్కెలా స్టీల్ ప్లాంట్‌లో వుంటున్నాడు. ఈ మధ్యే పెళ్ళయింది. పెళ్ళాం పేరు మాలతి.

**  **  **

శారదా, సత్యమూర్తులు-కొడుకుల ధగ్గరకి ప్రయాణమయ్యారు. సత్యమూర్తికి పెన్షన్ వస్తోంది. కానీ ముసలితనం పులిలా వెన్నాడి-వేటాడి-మీద పడితే- అశక్తతా, అసహాయతా పైతోడూ, చేదోడూ కోరు తుంటే...



శారదకి కొడుకులదగ్గర వుంటానన్న తలపే ఆనందంగా వుంది.

ఆనందం అంబరమై - అంబరంలో మహోన్నత సౌధమై-సౌధంలో పై అంతస్తై-అంతస్థులో జిలుగుల వెలుగై - ప్రకాశించి - ప్రసరించి మనసంతా విస్తరించి-తనువంతా ఆవరించి-గుండెనీ, గొంతుకనీ కదిపితే కదిపితే-గొంతుమూగబోయి, కళ్ళు మసకబారి-ఆనందం కళ్ళవెంట జాలువారితే... కన్నతల్లి కంటె ఘన దైవ మింకది?

**  **  **

వెంకట్ ఆర్నెల్లకోసారి అమెరికా నుంచి ఉత్తరం వేస్తాడు, నాలుగు వాక్యాలతో. ఇప్పుడు నాని ఇంటికొచ్చాడు. అమ్మా, నాన్నా అక్కడే వున్నారని అమెరికా నుంచి ఆడవాళ్ళకి చీరలూ, సెంట్లూ-పిల్లలకి బొమ్మలూ, అమ్మకీ, నాన్నకీ డిజిటల్ వాచ్‌లూ, స్వెట్టర్లూ-మగవాళ్ళకి రేజర్లూ, బ్లేడ్లూ-ఆఫ్టర్‌షేవ్ లోషన్లూ-రికార్డ్ -కాసెట్లూ, బాల్-పెన్నులూ, షర్టులూ తెచ్చాడు.

వెంకట్‌తో అంది శారద "ఏంట్రా వెంకట్, ఆ వాలకం, ఆ రూపు - ఆ పసిమీ -నిగారింపుపోయీ, గూనొచ్చింది, కళ్ళులోతుకెళ్ళాయి. ఎముకలు పైకొచ్చాయి. ఏవే పద్మజా ఘా వాడికి చామగడ్డ వేపుడూ, మజ్జిగ పులుసూ చేసి పెడుతున్నావా".

వెంకట్ కలగచేసుకొని "అమెరికా వెళ్ళినా ఆవ




కాయా, మజ్జిగ పులుసూ అంటే ఎలాగమ్మా-దొరికిన దాంతో సర్దుకోవడమే. **Be a Roman in Rome.** మ్యూ(డోజుల కోసాగి డీప్ (ఫ్రీజర్‌లోంచి కూరలవీ తీసుకొని వెచ్చ చేసుకుతింటాం'' అన్నాడు.

''ఏం బడాయి(రా! మ్యూ(డోజుల కోసారి వంట చేసుకోడవా? ఆడపిల్లకి ఒళ్ళు వంగా(లా వంట దగ్గర. చెప్పేవాళ్ళు లేకపోతే సరి'' శారద.

''అబ్బ (పతి చిన్న దానికీ రాద్ధాంతమేనా''.

''నువ్వు తిండి తినకపోడం నాకు చాలా పెద్ద విషయంరా. నా చేత ఎలా చేయించుకొనే వాడివి? ఎంత పెళ్ళామైనా అంత సుకుమారంగా చూస్తూ నెత్తి కెక్కి(ంచుకోకు'' శారద .

విసుగ్గా వెళ్ళిపోయాడు వెంకట్.

** ** **

శారద కోడలు లలితతో చెప్తోంది

''చూడు లలితా! మా వాడికి పోసుకొనే నీళ్ళు మరుగులుల్లా వుండాలి. గీజర్ కట్టెయ్యకు కాస్తకాగనీ''

నాని అందుకున్నాడు ''కాస్త వేడి తగ్గితే (ప్రాణం పోదమ్మా, అటు కరెంట్ కాలుతుంటే ఇటు నా జీతం కాలుతుంది''.

''లలితా! గీజర్ కట్టేయ్''.

''కన్న తల్లిని ఏదో వుండబట్టక చెప్పారా''

''కరెంట్కేకానీ డబ్బు కట్టుకునేది నేనే కదా. అంద.. త్వరగా స్నానాలు చేసెయ్యండి'' స్నానానికి వెళ్ళి పోయాడు నాని.

** ** **

శారద కోడలు సరళతో అంట.

''సరళా! మా వాడు టీ నీళ్ళు తాగటం ఎప్పట్నుంచి? చిక్కగా ఫిల్టర్ కాఫీ గాని సయించేది కాదు వాడికి. టిఫిన్‌కి ఉప్మాతో బాటు పెసరట్టు వెయ్యి, వాడికి చాలా ఇష్టం. వాడుతినే తిండే తక్కువ.

బాలి తల్లితో అన్నాడు ''పెద్దవాళ్ళమవుతున్న కొద్దీ

## 'మినీ కవిత'

అరచేతిలో
స్వర్గం
మినీ కవిత
మార్గం!!

చీకట్లని చీల్చడం
భయాలను తరమడం
రాక్షసుల్ని చంపడం
బాంబుల్ని బంగాళాఖాతంలో దింపడం,
యివి కొన్ని లక్ష్యాలు!

వెలుగుల్ని నింపడం
కలుగుల్ని మూయడం
(పేమ జల్లు విసరడం
వెచ్చదనాన్నీయడం
దీని లక్షణాలు!!

—మోవి

రుచులు మారుతాయ్ అమ్మా! ఎప్పుడూ ఒకటే టేస్టు ఎలా వుంటుంది? పైగా టీ మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. పెసరట్టూ, ఉప్మా రెండు ఎందుకూ డబ్బు దండగ . సరళ ఉప్మా బాగా చేస్తుందమ్మా తిని చూడు.

రుచులే మారుతాయ్ - మనిషివే మారావో - పెళ్ళాం గీసిన గీటు దాట కూడదేవి(టా! నా కొడుకువే అనుకొని ఏదో చాదస్తంగా చెప్పాను. దాని మొగుడివి అయ్యావన్న విషయమే మరచిపోయాను.

''(పతిదాన్నీ సాగదీయటం అలవాటయ్యిందమ్మా నీకు'' విరాగ్గ లేచిపోయాడు బాలి.

** ** **

శారద వంటితో అంది ''ఒరేయ్ వంటీ! ఈరోజు కృష్ణాష్టమి. నీ పుట్టినరోజు. నీ తలకి నూనంటి పోస్తాను. నీ కిష్టమైన బొబ్బట్లూ, పాయసవూ...'' మాట మధ్యలో అందుకున్నాడు వంటి ''తలంతా మం(డమ్మా. డాం(డఫ్ షాంపూతో పోసుకుంటాలే బొబ్బట్లెందుకూ పెద్ద దానివయ్యావు-(శమ-మాలతి ఇన్‌స్టెంట్-గులాబ్ జామ్ చేస్తుందిలే-''

''అమ్మనికదు(టా-నూనంటుదావని ముచ్చట పడ్డా''.

''ఇంకా చిన్న వాణ్ణేవిటమ్మా-నూనెలంటి తలంటి పోయించుకోటానికి''.

''తల్లికి పిల్లలెప్పుడు చిన్నవాళ్ళే -ఎంత వాళ్ళయినా''- వెళ్ళిపోయాడు వంటి స్నానానికి.

** ** **

శారద సత్యమూర్తితో అంటోంది ''నా కొడుకు. లేదో ఉద్ధరిస్తారనుకున్నాను వీళ్ళూ అందరి లాంటి వాళ్ళే. వేరే తల్లులు కన్న పిల్లల మొగుళ్ళై పోయారు. అద్దాలనాడు బిడ్డలు-గడ్డాలొచ్చాకా కూడానా, నా వె(రిగానీ...'' అక్కసూ, ఆవేదన, దెబ్బతిన్న అభిమానం-కలగా పులగంగా, కడుపులో సన్నని సెగలా-పైకి పాకి-మంటలా- గుండెల్లో భగభగలా-గొంతుకలో భుగ భుగలా-గుండె నీ గొంతుని కదిపి, కుదిపితే... మండితే...ఆవేదన గొంతును నొక్కితే- బాధ సుళ్ళై కళ్ళవెంట జాలువారితే... మాతృదేవోభవ-సత్యమూర్తి శారదతో అన్నాడు ''శారదా-నీకో విషయం చెప్పడం మరిచాను. మన పెళ్ళి కాకపూర్వం మా అమ్మే నాకు తలంటి, మీగడతో నలుగుపెట్టి కుంకుడు రసంతో తలరుద్ది, సాం(బాణి ధూపం వేసేది. నా (పతి పుట్టినరోజుకీ మా అమ్మ నాకిష్టమని పోడి పూర్ణం బూరెలు చేసేది. ఎన్నాళ్ళయిందో బూరెలు తిని '' తనలో తను గొణుక్కుంటున్నట్లు అంటున్నాడు. ✱